ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 29 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు : 04 వెల : 02

# డాలర్‌తో డ్రాగన్ ఢీ

- అమెరికా కరెన్సీ ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసే దిశగా..
- పలు దేశాలను కూడగట్టుకుని పోరు ప్రారంభించిన చైనా
- ఈ-యువాన్లు, ఎంబ్రిడ్జ్ ప్లాట్ ఫామ్ ద్వారా చెక్ పెట్టే ఎత్తుగడ
- అదే బాటలో పయనించేందుకు ప్రయత్నిస్తున్న భారత్
- రష్యా, శ్రీలంక తదితర దేశాలతో ఇప్పటికే రూపీ ట్రేడింగ్
- పలు దేశాల చెల్లింపుల వ్యవస్థలతో యూపీఐ లింకు
- డాలర్‌కు ప్రత్యామ్నాయం ఆలోచిస్తే 100శాతం సుంకాలు వేస్తా!
- బ్రిక్స్ దేశాలకు గతంలోనే డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- హాజరుకానున్న 9.97 లక్షల మంది విద్యార్థులు
- ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య
- ఒక్కో గురుకులానికి రూ.50 కోట్లు




ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి.

# రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం చంద్రబాబు
- కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై అధికారులతో సమీక్ష
- సీఎం సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులు
- ఘటనపై వివరాలు తెలుసుకున్న సీఎం
- నాలుగుకు చేరిన అనూరియా మృతులు
- శాంపిల్ల సేకరణ జరుగుతోంది

: తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్

"కిమ్స్ ఆస్పత్రి సమాచారం ప్రకారం వాంతులు, కడుపునొప్పితో వచ్చారు. మూత్రం నిలిచిపోవడం, డయాలసిస్ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చారు. వీరంతా లాలాచెరువు ప్రాంతంలోని చౌడేశ్వరీనగర్, స్వరూప్‌నగర్ వాసులు. క్లినికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరం, క్రియాటిన్ స్థాయిలు పెరిగినట్లు గమనించారు. వెంటనే నమూనాలు తీసుకొని ల్యాబ్‌లకు పంపారు. కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలోని వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుంచి 106 మందికి పాల సరఫరా అయింది. వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుంచి వచ్చిన పాలే ఈ అస్వస్థతకు కారణమని నిర్ధరించారు". - సీఎం చంద్రబాబు



రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్?లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు.

# ప్రభుత్వ వైఫల్యమే కారణం

- కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్
- రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!
- ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- ఒకే పాల వ్యాపారి నుంచి పాలు కొన్న బాధితులు
- పలువురి పరిస్థితి విషమం.. ఆసుపత్రిలో చికిత్స



రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు.

# తెలంగాణ ఆర్టీసీకి 1,085 ఎలక్ట్రిక్ బస్సులు

- లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ
- ఆర్టీసీకి బస్సులు సరఫరా చేయనున్న ఒలెక్ట్రా సంస్థ
- పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ-బస్సుల సరఫరా
- బస్సుల సరఫరాకు లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసిన ఆర్టీసీ



తెలంగాణ ఆర్టీసీకి 1085 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయి. ఆర్టీసీ సంస్థకు ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓ.జి.ఎల్ ) బస్సులను సరఫరా చేయనుంది. ఈ మేరకు ఒలెక్ట్రా సంస్థకు టీజీఎస్ఆర్టీసీ లెటర్ అఫ్ ఇంటెంట్ (ఎల్.ఓ.ఐ) జారీ చేసింది. పీఎం ఈ డ్రైవ్ పథకంలో భాగంగా పర్యావరణ అనుకూల ఇంధన, విద్యుత్ వాహనాలను ప్రోత్సహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సి.ఈ.ఎస్.ఎల్ ) ఆధ్వర్యంలో ఈ లేఖను జారీ చేసింది.

**పీఎం ఈ డ్రైవ్ పథకం :** గ్రేటర్ హైదరాబాద్?లో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే నగర రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. పట్టణాలలో ఎలక్ట్రిక్ ప్రజా రవాణాను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పీఎం ఈ డ్రైవ్ పథకం కింద టీజీఎస్ ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. హైదరాబాద్ నగరాన్ని విద్యుత్ రవాణా వ్యవస్థ దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సంస్థ 1085 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకు వస్తుంది.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

- బంగాల్ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు
- టీఎంసీపై విమర్శలు



# 'లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'

- స్టాలిన్‌పై విజయ్ ఫైర్
- అధికార డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర విమర్శలు
- స్టాలిన్ తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని ఆరోపణ
- టీవీకే, డీఎంకే మధ్యే అసలు రాజకీయ పోరాటమని స్పష్టం
- విజిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపు



తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్?పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

**మార్పు ఎక్కడుంది?**

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు.

# డాలర్‌తో డ్రాగన్ ఢీ

పెట్రోల్ కొనాలంటే.. డాలర్లు కావాలి! ఎలక్ష?ట్రనిక్స్ చిప్స్, సెమీ కండక్టర్స్ కొనాలన్నా.. డాలర్లు కావాలి!! వజ్రాలు, ఔషధాల తయారీకి కావాల్సిన ముడిపదార్థాలు, ఎరువులు, విదేశాల నుంచి కొనే యుద్ధవిమానాలు, ఇతర రక్షణ పరికరాలు, వంటనూనెలు.. ఏది కొనాలన్నా డాలర్లే కావాలి!! దాదాపు ఏడెనిమిది దశాబ్దాలుగా ప్రపంచ విపణిలో ఇలా సర్వంసహాధిపత్యాన్ని చాటుతున్న డాలర్‌ను ఇటీవలికాలంలో ఆసియా దేశాలు సవాల్ చేస్తున్నాయి! చైనా, భారత్ సహా పలు దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించే దిశగా (డీ–డాలరైజేషన్) అడుగులు వేస్తున్నాయి. చైనా తన డిజిటల్ యువాన్ల (ఈ–సీవైఎన్) ద్వారా దేశీయంగా.. థాయ్‌లాండ్, యూఏఈ, సౌదీలతో కలిసి 'ఎంబ్రిడ్జ్' అనే ప్లాట్‌ఫామ్ ద్వారా డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. బ్రిక్స్ దేశాలు కూడా ఆ దిశగా ఇప్పటికే ఆలోచిస్తున్నాయి. ముందుగా చైనా విషయానికి వస్తే.. అది ఇన్నాళ్లుగా రెండు దేశాల మధ్య (లేదా) రెండు దేశాల వ్యాపారుల మధ్య జరిగే లావాదేవీలకు వాడుతున్న 'స్విఫ్ట్' చెల్లింపుల వ్యవస్థనే లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతోంది. ఈ స్విఫ్ట్ వ్యవస్థపై పూర్తిగా అమెరికా, డాలర్ ఆధిపత్యం ఉంది. ఈ వ్యవస్థ ద్వారా ఒక దేశం నుంచి మరొక దేశానికి డబ్బు పంపాలంటే మధ్యలో డాలర్లలోకి మార్చాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక భారతీయ వ్యాపారి థాయ్‌లాండ్ వ్యాపారి నుంచి లక్ష బాట్ల విలువైన వస్తువులు కొన్నాడు. నేరుగా భారత కరెన్సీని థాయ్ కరెన్సీలోకి మార్చి ఆ వ్యాపారికి చెల్లించవచ్చు. కానీ, బ్యాంకులు అందుకు భారీగా ఎక్స్ఛేంజి ఫీజు వసూలు చేస్తాయి. ఎందుకంటే.. తక్కువ డిమాండ్ ఉండే బాట్‌ల లభ్యత మార్కెట్లో తక్కువగా ఉంటుంది. కాబట్టి వాటి సేకరణకు బ్యాంకులు ఎక్కువ ఫీజు వసూలు చేస్తాయి. అదే డాలర్లయితే ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. దీనివల్ల డాలర్ మార్పిడి ఫీజు 1 నుంచి 2 శాతం ఉంటే.. బాట్ మార్పిడి ఫీజు 5 నుంచి 7 శాతం దాకా ఉంటుంది. అందుకే రూపాయల్ని తొలుత డాలర్లలోకి మార్చి ఆ తర్వాత బాట్లలోకి మారిస్తే భారతీయ వ్యాపారికి ఖర్చు తగ్గుతుంది. ఇలా డాలర్లలోకి మార్చడానికి స్విఫ్ట్ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే.. ఇది కరెన్సీ మార్పిడి వ్యవస్థ కాదు. కేవలం ఒక మెసేజింగ్ వ్యవస్థ. పైన చెప్పిన ఉదాహరణలో భారత వ్యాపారి లక్ష బాట్ల విలువైన వస్తువులు కొని చెల్లింపులు చేయాలనుకున్నప్పుడు తన బ్యాంకుకు వెళ్లి లక్ష బాట్లకు సరిపడా డాలర్లు కొంటాడు. దీనికి అతడు రూపాయల్లోనే చెల్లింపు చేస్తాడు. అప్పుడా బ్యాంకు అమెరికాలోని తన ప్రతినిధి బ్యాంకుకు (జేపీ మోర్గాన్, సిటీ బ్యాంకు వంటివాటికి).. "మా ఖాతా నుంచి లక్ష బాట్లకు సరిపడా డాలర్లను థాయ్‌లాండ్‌లోని పలానా బ్యాంకుకు పంపించండి" అని సందేశాన్ని పంపిస్తుంది. ఈ సందేశం పంపడానికి వాడేదే స్విఫ్ట్ నెట్‌వర్క్. ఆ సందేశం అందుకున్న అమెరికన్ బ్యాంకు.. థాయ్‌లాండ్‌లోని బ్యాంకుకు నిర్ణీత డాలర్లను పంపుతుంది. థాయ్ బ్యాంకు.. ఆ డాలర్లను తీసుకుని, లక్ష బాట్లుగా మార్చి ఆ వ్యాపారి ఖాతాలో వేస్తుంది. అయితే, ఈ పద్ధతిలో రెండు నష్టాలున్నాయి. ఒకటి.. డాలర్ కన్వర్షన్ ఫీజు రెండుసార్లు చెల్లించాల్సి వస్తుంది (మన కరెన్సీతో డాలర్లను కొన్నప్పుడు, ఆ డాలర్లను మళ్లీ థాయ్ కరెన్సీలోకి మార్చినప్పుడు). రెండోది.. ఈ మొత్తం ప్రక్రియ జరగడానికి 2–3 రోజులు పడుతుంది. అందుకే.. డాలర్ ఆధిపత్యానికి చెక్ పెడుతూనే, వేగంగా డబ్బు పంపేలా చైనా, హాంగ్‌కాంగ్, థాయ్‌లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కలిసి.. డాలర్ అవసరం లేని, బ్లాక్‌చైన్ సాంకేతికతతో పనిచేసే 'ఎంబ్రిడ్జ్' అనే చెల్లింపుల వ్యవస్థను ప్రారంభించాయి. తర్వాత సౌదీ అరేబియా కూడా ఇందులో చేరింది. ఇందులో మార్పిడి ఎలా జరుగుతుందంటే.. ఎంబ్రిడ్జ్‌లో భాగంగా ఉన్న దేశాలన్నీ తమ తమ డిజిటల్ కరెన్సీలను ఆ ప్లాట్‌ఫామ్‌పై ఉంచుతాయి. చైనాలోని ఒక కంపెనీ యూఏఈలోని ఒక కంపెనీకి చెల్లింపులు చేయాల్సి వచ్చినప్పుడు.. తన డిజిటల్ యువాన్లను ఆ ప్లాట్‌ఫామ్‌లోకి విడుదల చేస్తుంది.

ఎంబ్రిడ్జ్‌లోని 'స్మార్ట్ కాంట్రాక్ట్' అనే ప్రోగామ్ (ఇదొక డిజిటల్ మధ్యవర్తిలాంటిది. ఇది అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లతో అనుసంధానమై ఉంటుంది).. ఆ డిజిటల్ యువాన్లను ఆ రోజు రేటు ప్రకారం డిజిటల్ దిర్హామ్‌లలోకి మార్చి యూఏఈ కంపెనీ ఖాతాలో వేసేస్తుంది. దీనికి పట్టే సమయం.. కేవలం కొన్ని సెకన్లు మాత్రమే. దీంట్లో ఎక్కడా డాలర్ ప్రస్తావన ఉండదు. చైనా ఈ–యువాన్ల తరహాలోనే.. ఇటీవలికాలంలో భారత ప్రభుత్వం కూడా డిజిటల్ రూపీ(ఈ–రూపీ)ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇండియా కూడా ఎంబ్రిడ్జ్‌లో చేరి మన ఈ–రూపీని ఆ ప్లాట్‌ఫామ్‌పై ఉంచొచ్చు. కానీ.. ఎంబ్రిడ్జ్‌లో మిగతా దేశాలన్నీ చిన్నవి కావడంతో చైనా ఆధిపత్యం ఎక్కువగా ఉంది. కాబట్టి.. అదే తరహాలో బ్రిక్స్ దేశాల డిజిటల్ కరెన్సీలను అనుసంధానం చేస్తే బాగుంటుందని ఆర్బీఐ కేంద్రానికి సూచించింది. ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియడంవల్లనే.. ట్రంప్ ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఏ దేశమైనా అమెరికా డాలర్‌ను కాదని కొత్త చెల్లింపు వ్యవస్థను ప్రవేశపెట్టాలని చూస్తే ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై 100% సుంకాలు విధిస్తాం" అని బ్రిక్స్ దేశాలను దృష్టిలో పెట్టుకునే హెచ్చరించారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

**ఒక్కో గురుకులానికి రూ.50 కోట్లు**

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల రూపు రేఖలు మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని టీజీఎ?సడబ్ల్యూఆర్ ఈఐఎస్ కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మౌలిక వసతులు కల్పించేందుకు ఒక్కో విద్యాసంస్థకు సుమారు రూ.50 కోట్లు కేటాయించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గురుకులాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే లక్ష్యంగా పరిపాలనాపరమైన మార్పులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీకి 1,085 ఎలక్ట్రిక్ బస్సులు

**దేశంలోనే అతిపెద్ద విద్యుత్ వాహనాల :** ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓ.జి.ఎల్ ) సంస్థ ఈ బస్సులను సరఫరా చేయనున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. మేఘా ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఓ.జి.ఎల్ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ వాణిజ్య వాహన తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ తయారు చేసే బస్సులను ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. టీజీ ఆర్టీసీకీ ఒలెక్ట్రా సంస్థ 12 మీటర్ల పొడవు ఉన్న లోఫ్లోర్ బస్సులను సరఫరా చేస్తుంది.

**45 నిమిషాల్లోనే పూర్తిగా ఛార్జింగ్ :** ఇందులో ఏసీ, నాన్–ఏసీ బస్సులున్నాయి. స్థానిక రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా వీటిని తయారు చేశారు. బస్సు ముందు, వెనుక భాగంలో ఆధునిక ఎయిర్ సస్పెన్షన్ వ్యవస్థతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేస్తాయి. సుమారు 45 నిమిషాల్లో పూర్తిస్థాయి ఛార్జింగ్ చేసుకునే సౌకర్యం ఈ బస్సుల్లో ఉంది. బస్సులో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్‌చైర్ స్థలాన్ని కేటాయించడం కూడా జరిగింది.

**10 వేల విద్యుత్ వాహనాల ఆర్డర్ :** ఒలెక్ట్రా సంస్థ కేవలం ఎలక్ట్రిక్ బస్సులే కాకుండా, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడే ఎలక్ట్రిక్ టిప్పర్లను కూడా తయారు చేస్తోంది. దేశవ్యాప్తంగా 3,600కి పైగా ఎలక్ట్రిక్ వాహనాలను విజయవంతంగా ప్రవేశపెట్టిన ఒలెక్ట్రా చేతిలో ప్రస్తుతం 10 వేల విద్యుత్ వాహనాల ఆర్డర్ ఉన్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. దేశ విద్యుత్ వాహన రంగంలో తమ ప్రయాణానికి ఇది ఒక కీలక మైలురాయి అని ఒలెక్ట్రా కంపెనీ ఎండీ మహేష్ బాబు పేర్కొన్నారు.

**సుస్థిర ప్రజా రవాణా :** మేక్ ఇన్ ఇండియా దృష్టితో ప్రపంచ స్థాయి ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేయాలనే తమ లక్ష్యానికి పీఎం ఈ–డ్రైవ్ కార్యక్రమం కింద వచ్చిన ఈ ప్రతిష్టాత్మక అవకాశం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. టీజీఎస్ ఆర్టీసీతో కలిసి సమర్థవంతమైన, సౌకర్యవంతమైన సుస్థిర ప్రజా రవాణా సేవలను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని మహేష్ బాబు తెలిపారు.

**మొత్తం 2 వేల బస్సులు :** ప్రధాన మంత్రి ఈ–డ్రైవ్ పథకం కింద గతంలోనే హైదరాబాద్‌కు 2000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించినట్లు కేంద్ర మంత్రి కుమారస్వామి ప్రకటించిన సంగతి తెలిసిందే. సుమారు 11వేల ఈ–బస్సులను 5 నగరాలకు కేటాయించగా వాటిలో బెంగళూరుకు 4,500, దిల్లీకి 2,800, హైదరాబాద్?కు 2000, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. పీఎం ఈ–డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించారు.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

**"బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."**

**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

**టీఎంసీపై విమర్శలు**

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు.

**అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!**

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు.

అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని, 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.

అంతకుముందు కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనారోగ్యం బారిన పడిన, మరణించిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న వైద్యసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేస్తున్నారని అధికారులు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని అధికారులు తెలిపారు. మిగిలిన అందరి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నామన్నారు. పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అధికారులు వివరించారు. ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రాజమహేంద్రవరం వెళ్లాలని ఆదేశించారు.

**ఇంటింటి సర్వే కొనసాగుతోంది:** రాజమహేంద్రవరంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో కొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటిటా సర్వే చేపట్టినట్లు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కల్తీ పాలన ఆరోపణల నేపథ్యంలో పాలు పోసే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోందని, పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించినట్లు కీర్తి చేకూరి చెప్పారు. పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించిందని అన్నారు. స్థానికుల్లో ఏ లక్షణాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ భరోసానిచ్చారు. ఏ లక్షణాలున్నా 94940 60060 ద్వారా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# 'లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'

తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

**చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!**

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.

**ప్రజల హక్కును ఎవరూ లాక్కోలేరు!**

"తమిళనాడు అంటే విజయ్– విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్?కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.

# అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

**-సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్**



అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు వెంటనే చేయాలని సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం రోజు నుండి నెల్లూరు జిల్లా గూడూరు లోని ఎన్.జి.ఓ.విశ్రాంతి భవనం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని,మన రాష్ట్రంలో పేద గర్భిణీలకు,బాలింతలు,చిన్న పిల్లలకు, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని,2023 డిసెంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించడం జరిగిందని, ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ కూడ ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అంగన్వాడీలు వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా,నేటి వరకు అంగన్వాడీలు వేతనాలు పెంచలేదని కనీసం రానున్న బడ్జెట్ సమావేశాలో నైనా అంగనవాడి లకు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ.ఇంద్రావతి, బి.ఎస్.ప్రభావతి, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పామంజి మణి, బి.వి.రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్, అంగన్వాడి సెక్టార్ లీడర్లు ఎస్కే. ఆశయా బేగం, బి.మంగమ్మ, లక్ష్మి,మణికుమారి, హైమావతి, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి సిఐ పి. శరత్ బాబు ఆధ్వర్యంలో సెయింట్ జాన్స్ పాఠశాలలో డ్రగ్స్ పై విద్యార్థులతో అవగాహన కార్యక్రమం

**-చదువు ముద్దు డ్రగ్స్ వద్దు**

**-డ్రగ్స్ కు దూరంగా ఉండండి జీవితాన్ని కాపాడుకోండి**

**-విద్యార్థినివిద్యార్థులతో సిఐ శరత్ బాబు**

**విజ్ఞాన్ దినపత్రిక, మణికుమార్ కారంపూడి (ఫిబ్రవరి :24 )**




పల్నాడు జిల్లా ఎస్పీ బి. వి కృష్ణ రావు ఆదేశాల మేరకు కారంపూడి సర్కిల్ సిఐ పి. శరత్ బాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కారంపూడి సిఐ శరత్ బాబు మాట్లాడుతూ విద్య ముద్దు డ్రగ్స్ వద్దు అనే నినాదంతో ప్రతిఒక్క విద్యార్థి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని తల్లితండ్రులకు మంచి గౌరవం తెచ్చేలా ప్రతిఒక్క విద్యార్థి ప్రతిఒక్క విద్యార్థి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అయన అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అయన సూచించారు. డ్రగ్స్ పట్ల విద్యార్థులలో అవగాహన పెంచేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్, కళాశాలల చుట్టూపక్కల 100 మీటర్ల పరిధిలో ఉన్న షాపులను తనిఖీ చేసి గుట్కాలు, టాంబకు, సిగరేట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు వినియోగిస్తున్న షాపుల యజమానుల పైన కోప్ట చట్టం 2023 ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని సిఐ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, తాంబకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అయన సూచించారు. పోలీస్ శాఖ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అవగాహనా కార్యక్రమలను ఏర్పాటు చేయడం జరిగిందని మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించి వాటిని వాడిన కలిగిన రవాణా చేసిన కొనిన లేదా అమ్మిన వారికీ పిఐటి ఎన్ డిపి ఎస్ మరియు ఫైనాన్సియల్ ఇన్వెస్టిగేషన్ గురించి వివరిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని వారు చదువు పట్ల శ్రద్ధ చూపి మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించి పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సిఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ హై స్కూల్ పాఠశాల హెచ్ ఎం బినోమ కరస్పాండంట్ ఫాదర్ మర్రిఅనిల్కుమార్,ఈగల్ టీమ్ పల్నాడు జిల్లా, పాఠశాల యాజమాన్యం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు**



సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్ట్ బంగారుపేట వద్ద అంగన్వాడీలు వేతనాలు పెంచాలని లేబర్ కోట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డీపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్ స్వరూప రాణి మాట్లాడుతూ, అంగన్వాడీలకు నెలకు 26000 కనీస వేతనం ఇవ్వాలని 10000 పెన్షన్ చెల్లించాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్స్ సాధన కోసం అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల ముందు రిలే దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు ముందు దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2017 సంవత్సరము నుండి లబ్ధిదారులకు ఆహార నిధులు పెంచలేదని అన్నారు. వెంటనే పెంచాలని అన్నారు , పోషణ ట్రాకర్ ఈ కేవైసీ, ఎఫ్ ఆర్ ఎస్ తదితర పేర్లతో అంగన్వాడీలపై వేధింపులు పెరిగాయని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని చెప్పినా,అంగన్వాడీలకు ఇవ్వడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేయడం జరిగిందని అన్నారు. ఫలితంగా జీవో మాత్రమే ఇచ్చారని మార్గదర్శకాలు ఇవ్వలేదని అన్నారు. ఇన్ని అన్యాయాలు అంగన్వాడీలు ఎదుర్కొంటూ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడీలు పనిచేస్తున్నారని అన్నారు. అంగన్వాడీల భవిష్యత్తు ఎవరు చూడాలని ప్రశ్నించారు. దేశ భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నటువంటి అంగన్వాడీల భవిష్యత్తు గురించి చూడాల్సిన బాధ్యత పట్టించుకోవాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. కార్మికులకు నష్టం చేసేటటువంటి లేబర్ కోట్స్ ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే సమ్మె చేసే హక్కు ఉండదని, సంఘం పెట్టుకునే హక్కు ప్రమాదంలో పడుతుందని అన్నారు. దేశమంతా ఒకే వేతనం ఉండాలంటూ కేంద్ర గవర్నమెంట్ ఒక రోజుకి 178 రూపాయలు వేతనం ఉంటే సరిపోతుందని నిర్ణయించిందని అన్నారు. అంటే నెలకు 5140 వేతనం ఉంటే సరిపోతుందని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు. ఇది జీవన వేతనమా అవమాన వేతనమా అని అన్నారు. కార్మిక, ఉద్యోగ,కర్షక వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన సమయంలో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. అంగన్వాడి వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఐసిడిఎస్ కి నిధులు కేటాయింపులు పెంచాలని ఐసిడిఎస్ ని కాపాడాలని అన్నారు. అంగన్వాడీలకు పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపచేయాలని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్టు అధ్యక్షులు– పి లక్ష్మీ ప్రసన్న నాయకులు, వరలక్ష్మి, రమ, నిర్మల, ప్రభావతి, సుభాషిని, ఉష, రమణమ్మ, అన్నపూర్ణ, మమ్ముల బేగం, తులసి, సుగుణ, రాజేశ్వరి, సుకన్య, విజయ,పాలమ్మ, సుమతి,నవమణి, జయంతి, పి లీలావతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పల్నాడు జిల్లాలో జోరుగా నకిలీ సిగరెట్లు...?

**- వినియోగదారులను అలవాటును ఆసరాగా చేసుకుని నకిలీ సిగరెట్లు దందా..!**

**విజ్ఞాన్ పత్రిక, మణికుమార్, కారంపూడి ( ఫిబ్రవరి: 24 )**




పల్నాడు జిల్లాలో నకిలీ సిగరెట్లు హల్చల్ చేస్తున్నాయని పలువురు విక్రయదారులు గుసగుసలాడుతున్నారు. ఈ క్రమంలో ప్రధానంగా నరసరావుపేట, చిలకలూరిపేట,పిడుగురాళ్ల,మాచర్ల కారంపూడి, దుర్గి ,రెంటచింతలలో, జోరుగా నకిలీ సిగరెట్లు అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం. విక్రయిదారులు మాట్లాడుకుంటూ డబ్బులు ఇచ్చి నకిలీ సిగరెట్లు అమ్మటమైందని వాపోతున్నారు. నకిలీ సిగరెట్లు సూక్ష్మంగా పరిశీలిస్తే తప్ప అసలు నకిలీ సిగరెట్లు మధ్య తేడా తెలియడం లేదు బంగ్లాదేశ్ కేంద్రంగా తయారైన నకిలీ సిగరెట్లు హైదరాబాద్ తరలించి అక్కడ నుంచి వివిధ జిల్లాలకు నియోజకవర్గాలకు మండలాలకు పెద్ద ఎత్తున నకిలీ సిగరెట్లు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధాన కోడలైన సెంటర్లు చూసుకొని టీ స్టాల్ వద్ద రద్దీగా ఉండే చోట్ల కొందరు దుకాణదారులు నకిలీ సిగరెట్లు అమ్ముతున్నట్లు సమాచారం మామూలు సిగిరెట్ కంటే పెట్టకు 20 నుంచి 50 రూపాయల వరకు తగ్గించి విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.సరదా సరదా సిగరెట్టు.. ఇది తాగకపోతే నాపై ఒట్టు...అనే పాత సినిమా పాట ఒకప్పుడు ధూమపాన ప్రియులకు కాలక్షేపంగా ఉండేది. కానీ నేడు అదే సిగరెట్టు ప్రాణసంకటంగా మారుతోంది. పల్నాడు జిల్లా కేంద్రంగా సాగుతున్న నకిలీ సిగరెట్ల వ్యాపారం సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతోంది. ఏది అసలో, ఏది నకిలీయో తెలియక పొగ తాగుతున్న వారు ఆసుపత్రుల పాలవుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నకిలీ సిగరెట్లు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# పనికి తగ్గ -వేతనం లేదు

**-ధర్నాలో పాల్గొన్నవిడవలూరు అంగన్ వాడీలు**



**కోవూరు /విడవలూరు ఫిబ్రవరి విజ్ఞాన్ )).**

అంగన్ వాడీ లు కు ఆయాలకు పనికి తగ్గ వేతనం లేదనివాపోయారు.యూనియన్ లు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే నిరసనలు ధర్నా లు లో భాగంగా కోవూరు ఐ సి డీ ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సోమవారం యూనియన్ చేపట్టిన ధర్నా లో విడవలూరు అంగన్ వాడీ వర్కర్స్, పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్ వాడీ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ చె వెట్టి చాకిరీ చేయించుకొని న్యా య బద్ధంగా ఇచ్చే గౌరవ వేతనాన్ని కూడ ఇవ్వ కుండా అలసత్వం చేస్తుందని అన్నారు. న్యాయం జరిగే వరకు ఉద్యమాలు నిర్వహించడం తథ్యం అని హెచ్చరించ్చారు. ఈ కార్యక్రమం లో విడవలూరు మండలం పలు సెక్టార్ లఅంగన్ వాడీ వర్కర్స్ ఉన్నారు.

# అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ ఘనంగా మాస్టారు జన్మ దినోత్సవ వేడుకలు




**రాంబిల్లి మండలం రిపోర్టర్ విజ్ఞాన్ పత్రిక కోటిని బాబురావ**

అనకాపల్లి జిల్లా రాబిల్లి మండలం గోకువాడ గ్రామ సర్పంచ్ నీరు కొండ శారద వెంకట సూర్యనారాయణ ( మాస్టారు) గారి జన్మదినోత్సవ వేడుకలు గ్రామ ప్రజలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగాయి గోకివాడగ్రామ ప్రజలు పెద్దలు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కలవలపల్లి నారాయణరావు గ్రామ పెద్దలు శానాపతి సూరిబాబు ద్వారపురెడ్డి గోవిందరావు సిరసపల్లి రామారావు పందుల శ్రీనివాసరావు నందవరపు రాఘవ యూత్ కమిటీ సభ్యులు హాజరై ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# అనుచిత వాక్యాలు చేస్తూ పిర్యాదు దారులను దుర్భష లాడుతున్నా వేదాయ పాలెం సిఐ

**- షానవాజ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు**

**నెల్లూరు సిటీ... ఫిబ్రవరి 23/...(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**



ప్రజాసమస్యలవేదిక లో ఒక కుటుంబవివాదం అందులో భార్య భర్త ల వివాదం పై పిర్యాదు చేసిన మహిళ కు సీపీఐ పార్టీ నాయకుడు గా పోలీస్ నెల్లూరు వేదాయ పాలెం పోలీస్ స్టేషన్ కు పోతే అక్కడ సిఐ తన ఇస్టాను సారంగా అబ్యాంత్ర కరమైన బాష లో మాట్లాడి అవమాన పరచ్చారంటు సోమవారం జిల్లా కలెక్టర్ పిర్యాదు చేశారు సీపీఐ పార్టీ నాయకులు తదుపరి మీడియా తో మాట్లాడారు సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు షానవాజ్ మాట్లాడు తూ ఒక పిర్యాదీ దారి కుటుంబం తమ పార్టీ కార్యాలయం కు వేదాయ పాలెం పోలీస్ స్టేషన్ కు పోవడం జరిగిందని బాధితురాలు సంతకాని ఫోర్జరీ చేశారు అన్ని తెలుపగా సిఐ ఒక్కసారి అసభ్య కరమైన పదజాలం తో మాట్లాడరని తాను ఏమిటీ అన్ని అడిగితే నువ్వు ఎవరా ఎమ్మెల్యే వా.. ఎంపీ వా అంటూ ఇష్టనుసరం గా మాట్లాడి కాలుతో కొడితే ఎక్కడ పడతావో అన్ని అవమానిచ్చారని కేవలం రంజాన్ మాసం కారణం మేము శాంతి యుతంగా వెనకు వచ్చామని తెలిపారు... అయిన కానీ ఈ అంశపై చట్టపరమైన అన్ని మార్గాలో వెళ్లడం జరుగుతుందన్నారు.... డిజీపీ, హోం మినిస్టర్ కలెక్టర్ ఎస్పీ ల కు లిఖిత పూర్వకంగా పిర్యాదు లు చేస్తన్నారు....

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**-విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు డిఎస్పీ గీతా కుమారి సూచనలు...**

**-విద్యార్థినీ విద్యార్థులు బాగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలి డిఎస్పీ గీతా కుమారి**



పరీక్ష సమయానికి అరగంట ముందే కేంద్రానికి చేరుకునేలా చూసుకోండి... టైం అయిపోతుందని వాహనాలు వేగంగా నడపకండి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.. విద్యార్థినీ విద్యార్థులు రాత్రంతా మేలుకొని చదవకండి పరీక్షా సమయంలో అలసిపోతారు... మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాయండి తప్పక విజయం సాధిస్తారు... వేసవి తీవ్రత ప్రారంభమైంది నీరు అధికంగా తీసుకోండి... పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి చేయవద్దు వారికి ధైర్యాన్ని తెలియజేయండి... పరీక్షలు రాసే విద్యార్థినిలు విలువైన బంగారు ఆభరణాలు వేసుకోవద్దు..

# లిఫ్ట్ ఇరిగేషన్ ను అడ్డుకొన్న చంద్రబాబు కు ని రసనగా కోవూరు వైసీపీ నేతలు

**కోవూరు /విజ్ఞాన్ )**



నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అడ్డుకున్న చంద్రబాబు తీరుకు నిరసనగా సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి ని ,మరియు సింగనమల మాజీ శాసనసభ్యులు సాకే కోవూరు నియోజకవర్గం వైసీపీ నేతలు సంగీభవం తెలిపారు.కలిసినవారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి శ్రీ తోడేటి మహేష్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగున్నం జనార్ధన్ జిల్లా వాలంటీర్ల విభాగం ప్రధాన కార్యదర్శి కవర గిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు

# ఘనంగా దివంగత నేత నల్ల ప రెడ్డి శ్రీనివాసులు రెడ్డి వర్ధంతి .

**-నిస్వార్ధ నీతి తో ఆనాడు పాలన చేసినఘనత నల్లప రెడ్డిదే**

**-వాడవాడాలా వర్ధంతి**

కోవూరు ఫిబ్రవరి (విజ్ఞాన్ ).

నెల్లూరు జిల్లా ముద్దు బిడ్డ అసెంబ్లీ టైగర్. నిస్వార్ధ పరి పాలకుడు, కోట నివాసి అయినదివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 33వ వర్ధంతి ఘనంగా వాడవాడల నిర్వహించడం జరిగింది. ఆయన ఆందరికీ ఆదర్శ మూర్తి. పరి పాలనా దీక్షుడు, మృదు స్వభావం కలిగి నిరంతరం ప్రజలు కొరకు పల్లి నుండి పట్నం వరకు కోట గ్రామం నుండి గా ఢిల్లీ వరకు రాజకియంగా ఎదిగి ప్రతి నిత్యం ప్రజలు పక్షాన నిలబడిన ఏపీ లో ఏకైక నేత గా మాజీ మంత్రి దివంగత నేత శ్రీనివాసులు రెడ్డికే ఘనత దక్కింది. తొ లుత కోవూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా నిలబడి అసెంబ్లీ లో ప్రజా సమస్యలు పట్ల. అభి వృద్ధి పట్ల స్వరం వినిపించి అన్ని రంగాల్లో ప్రగతిని సాధించిన మహా నేతగా పేరున్న ఏకైక నేత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డికే సాధ్యం అయింది. ఆయన లేని లోటు ఏనేత లు తీర్చ లేరు. వంశద్దారుకుడుగా శీనయ్య పెద్ద కుమారుడునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తండ్రి బాటలోనే కోవూరు నుండి రాజకీయా ప్రస్థానం మొదలు అయి1993లో కోవూరు నియోజకవర్గం నుండి అత్యధికముగా ఓట్లతో ఎమ్మెల్యే గా గెలుపొంది, కోవూరు గడ్డపై 6సార్లు ఎమ్మెల్యే గా ఉన్నారు. తండ్రి ఆశయాలుకు అనుగుణంగా సేవే పరమార్థంగా ప్రసన్న ప్రజల కు చెరువ అయ్యారు. ఎల్ల వేళలా ప్రజలు సమస్య లు పట్ల ఎప్పటి కప్పుడు పరిష్కారం చేస్తూ ప్రజలు మన్నలు పొందిన మాజీ మంత్రి గా ప్రసన్న నిలిచారు. ఎన్నో రాజకీయాలు పరిణామం లు వల్ల ఎదురీది మాజీ సీఎం జగన్ కు అత్యంత సన్నిహిత మాజీ ఎమ్మెల్యే గా ప్రసన్న ఉన్నారు. అయిన కూడా నియోజకవర్గం ప్రజలను విడవలేదు. నిరంతరం ప్రజల్లో నే ఉన్నారు. ఇదీ నల్లప రెడ్డి చరిత్ర.ఇలాంటి నేతలు ఇక రారు అనుకొంటున్నారు అభిమానులు




# కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు చెల్లించి ఆదుకోండి

- వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కార్మికులు బకాయిల కోసం ఎదురు చూస్తున్నారు.
- ఫ్యాక్టరీ మూతపడిన నాటి నుండి నేటి వరకు కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది.
- శాసనసభలోకోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు /అమరావతి /విజ్ఞాన్)

15 ఏళ్లుగా మూతపడి వేలాది కుటుంబాలను రోడ్డున పడేసిన షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో గళమెత్తారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో దాదాపు 3 వేల మంది కార్మికులు పని చేసేవారని న్యాయం కోసం పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 2 వేల మంది వరకు మరణించడం అత్యంత బాధాకరమంటూ కార్మికుల దయనీయ స్థితిని సభలో ప్రస్తావించారు. ప్రస్తుతం జీవించి ఉన్న దాదాపు వెయ్యి మంది వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల దయనీయ పరిస్థితులపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కోట్లాది రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మరియు పరిశ్రమల



శాఖ మంత్రి మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలను త్వరితగతిన చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మనవి చేశారు.

# కాపు వ్యవస్థ తోనే మత్స్య కారుల్లో ఐక్యత సాధ్యం

**-జాతీయ మత్స్య కార నేత ప్రళయ కావేరి వేణు గోపాల్**

కోవూరు /విడవలూరు /ఫిబ్రవరి (విజ్ఞాన్ ).

మత్స్య కారులు ఐక్యంగా ఉండాలంటే గ్రామ కాపులు వ్యవస్థ చాలా అవసరం అని జాతీయ మత్స్య కార నేత ప్రళయ కావేరి వేణు గోపాల్ అన్నారు. ఆదివారం విడవలూరు మండలం పొన్న పూడి కొత్తూరు గ్రామం లోని నూతనంగా గ్రామకాపుల ను ఎన్నుకొన్నారు. గ్రామప్రజలుమత్స్య కార నేతలు సమక్షంలో నూతనకాపులకు సన్మానం కార్యక్రమం లను చేపట్టారు. ముఖ్యఅతితిగా ప్రళయకావేరి వేణు గోపాల్ చేతులు మీదుగా నూతన ముగా నియమించడపడిన ముగ్గురు కాపులకు శాలువతో సత్కరించి గ్రామానికి విశిష్ట సేవలను అందించాలని వేణు ఆకాంక్ష చించారు. 1వ కాపు ఆవుల పోలయ్య, 2వ కాపు, వావిలరాజయ్య, 3వకాపు గా కాటంగారి యానాదయ్య,కార్యదర్శి గా కె. పోలయ్య ను గ్రామం నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తీర ప్రాంతం అన్ని గ్రామాలనుండిఅధిక సంఖ్యలో గ్రామ పెద్దలు, కాపులు. పలు పార్టీ నాయకులు. మత్స్య కారులు.తదితరులు పాల్గొన్నారు

# మత్స్య కార కాపులు వ్యవస్థ గ్రామానికి పురోభి వృద్ధికి దోహద పడతారు

**-ఏపీ ఆఫ్కాఫ్ మాజీ చైర్మెన్,వైసీపీ కోవూరు నియోజకవర్గం పరిశీలకులు కొండూరు అనిల్ బాబు.**





కోవూరు /విడవలూరు /ఫిబ్రవరి (విజ్ఞాన్)

మత్స్య కారుల గ్రామాల్లో ని అభి వృద్ధి కొరకు అనాది నుండి ఒకే మాటపై ఒకే బాటపై నిలిచేందుకు కాపు వ్యవస్థ .ఐక్యతను చాటి చెపుతుందని దీంతో గ్రామల పురోభి వృద్ధికి దోహద పడుతోందని ఏపీ ఆఫ్కాఫ్ మాజీ చైర్మెన్, కోవూరు నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు అన్నారు. ఆదివారం రామచంద్రపురం పంచాయతీ లోని పొన్నపూడి కొత్తూరు గ్రామంలో నూతనంగా గ్రామ కాపులను గ్రామం ఎన్నుకోవడం జరిగింది ఈ నేపథ్యంలో కొండూరు అనిల్ బాబు ముఖ్యఅతితిగా పాల్గొన్నారు. మొదటి కాపుగా, ఆవుల పోలయ్య, రెండవ కాపుగా, వావిలరాజయ్య, మూడవకాపుగా, కాటంగారి యానాదయ్య, కార్యదర్శి గా కోడూరు పోలయ్య లు ను గ్రామం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అనిల్ బాబు మాట్లాడుతూ.కుల సంప్రదాయం ప్రకారం నాటి నుండి నేటి వరకు కూడ నడుస్తున్న కాపు వ్యవస్థ తో గ్రామాల్లో మంచి జరుగుతుంది అని అభి ప్రాయం వ్యక్తం చేసారు. ఎంపికైన కాపులను మాజీ ఆఫ్కాఫ్ చైర్మెన్ అని ల్ బాబు శాలువాతో నత్కరించి గ్రామంలోని ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామాభి వృద్ధికి తోడ్పాడాలని, అభి వృద్ధి చెందాలని ఆకాంక్ష చించారు. ఈ కార్యక్రమం లో, కే.బంగారయ్య,వావిలి రమణయ్య, సర్పంచ్ కరిపింగారి శ్రీనివాసులు, తొలిసింగారి మోహన్,వావిలి గోవిందు,తీర ప్రాంత ములో ఉన్న ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు జిల్లా మత్స్య కార గ్రామాల పెద్దలు, కాపులు ప్రముఖ మత్స్య కార వ్యాపార వేత్తలు, పలు పార్టీల నాయకులు స్థానిక గ్రామ మత్స్య కార నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# జీవో 1 ను విధిగా అమలు పరచాలి

**-దామవరం రైతులు**

దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం దామవరం గ్రామంలోని సర్వే నంబర్ 1/1 లో భూసేకరణ నిమిత్తం ఫిబ్రవరి 1 జీవో ఎంఎస్ నెంబర్ 1 ను విధిగా అమలు చేయాలని దామవరం రైతులు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు ప్రెస్ క్లబ్లో సోమవారం వారు మాట్లాడుతూ దామవరం గ్రామంలో శాశ్వత లీజుదారులు దగ్గర 418.14 ఎకరాలను సేకరించాలని జీవో 1 విడుదల చేశారని కానీ కొంతమంది రెవెన్యూ అధికారులు దీనిని దుర్వినియోగం చేస్తూ అదనంగా మరో 28 ఎకరాల భూమిని శాశ్వత లీజు దారులుగా చేర్చారని విమర్శించారు. అదనంగా 28 ఎకరాలను చేర్చడం వల్ల కొంతమంది న్యాయమైన రైతులకు అన్యాయం జరిగిందన్నారు. ఒకటో బిట్టులో 15 పేర్లు ప్రకటించకుండా 16వ పేరు నుంచి ప్రకటించి గ్రామ సభ జరిపారన్నారు. 418 ఎకరాలకు సంబంధించి 390 ఎకరాలు మాత్రమే సేకరించారన్నారు మిగిలిన 28 ఎకరాల భూమి పరిస్థితి ఏమిటని సంబంధిత అధికారులను అడిగిన నేటికీ న్యాయం చేయలేదన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు ఏ సురేష్, హరీష్, చంద్రశేఖర్ నాయుడు, వెంకటేశ్వర్లు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందించిన ఎంపీ విపిఆర్



నడవలేని దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన ట్రై సైకిల్స్ అందజేత నిర్విఘ్నంగా సాగుతోంది. సోమవారం విపిఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ పరిధిలోని కొండాయపాలెం గేట్ సమీపంలో నివసించే శ్రీనాథ్ అనే దివ్యాంగుడికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేశారు. తాను నడవలేనని, ఏ పని చేసుకోలేనని ట్రై సైకిల్ ఇచ్చి ఆదుకోవాలని ఆదివారం విపిఆర్ ను శ్రీనాథ్ కలిశారు. అనుకున్నదే తడవుగా దివ్యాంగుడికి సోమవారం ట్రై సైకిల్ ఏర్పాటు చేయించారు. ఆత్మ విశ్వాసానికి వైకల్యము అడ్డుకాదని వారు పేర్కొన్నారు. దివ్యాంగులు ట్రై సైకిల్స్ ద్వారా తమ జీవితాన్ని ప్రభావవంతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.

# ఎంపీడీఓ ఆఫిస్ లో వి సి లో అధికారులు.



కోవూరు /విడవలూరు ఫిబ్రవరి(విజ్ఞాన్ )

ప్రభుత్వం చేపట్టే ప్రతి సోమవారం జరుగు వీడియో కాన్ఫరెన్స లో స్థానిక మండలం వివిధ శాఖ అధికారులు తిలకించారు ప్రజా ప్రయజనాలు దృష్ట్యా పలు పథకాలు ప్రజా సమస్య లు అభి వృద్ధి పై ఉన్నత అధికారులు వి సి లోస్థానిక తహసీల్దార్ చంద్ర శేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి. పలు శాఖ అధికారులు సమీక్ష లో ఉన్నారు

# కావ్యలేఖన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ప్రసన్న



కోవూరు /నెల్లూరు,ఫిబ్రవరి (విజ్ఞాన్)

మినీబైపాస్ రోడ్డు, ఆర్ వి ఎస్ కల్యాణ మండపంలో బుచ్చిరెడ్డిపాళెం మండలం, జొన్నవాడ గ్రామానికి చెందినవైసీపీ బీ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లెళ్ళ ప్రేమ్ సాగర్ మేనకోడలు కావ్య లేఖన – వెంకట సాయి తేజ ల కళ్యాణ వేడుకల్లో మాజీ మంత్రి రాష్ట్ర పి ఏ సి సభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డ్ వదువరులనుఆశీర్వ దించారు ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు వీరి చలపతిరావు , కలువ బాలశంకర్ రెడ్డి , పిల్లెళ్ళ మురళి నాటారు బాలకృష్ణ మరియు కోవూరు నియోజకవర్గం లోని నాయకులుతదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలిపిన మహిళా వైసీపీ కార్యదర్శి సంపూర్ణ

కోవూరు /ఫిబ్రవరి (విజ్ఞాన్ )



నెల్లూరు జిల్లా నూతన కమిటీ లో వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా విభాగ కార్యదర్శిగా వడ్డే. సంపూర్ణ ఎన్నికైన సందర్భంగాఆదివారం కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి.ప్రతాప్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు . అందరి సహకారం తో తాను మహిళా విభాగం కార్యదర్శి గా ఎంపిక అయినందుకు, ఆందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు తాను పార్టీ బలోపేతం కొరకు పని చేస్తానని సంపూర్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సంపూర్ణ ను అభినందించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి. గందం.ప్రసన్నాంజనేయులు జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు పందిట. కామరాజు మరియు కావలి నియోజకవర్గ మహిళా ఇంచార్జి నందనవనం సీత లక్ష్మి వైసీపీ నాయకులు పలువురు ఉన్నారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.